

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 290 | పేజీలు - 08 | వెల - 05/- | శుక్రవారం 16-10-2026


మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి.







## భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..


2

● భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంలో తొలి దశ పూర్తి ● ప్రస్తుతం ఒప్పందం లీగల్ డ్రాఫ్టింగ్ దశలో ఉందన్న కేంద్ర మంత్రి ● చర్చలు కొలిక్కి వస్తున్నాయన్న విదేశాంగ మంత్రి జైశంకర్ ● పోటీ దేశాలపై పైచేయి సాధించడమే లక్ష్యమంటున్న భారత్

# కేంద్రాలుగా గ్రామాలు

**విజయవాడలో సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు**

- మహిళా శక్తికి వేదికగా సరస్ మేళా-2026
- మహిళా సాధికారతే వికసిత్ భారత్‌కు పునాది
- గ్రామీణ మహిళల ఉత్పత్తులకు 'స్వయం ఏపీ' బ్రాండ్






విజయవాడ, అక్టోబరు 15: గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చేందుకు స్వయం ఏపీ బ్రాండ్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో లక్ష మంది స్వయం సహాయక సంఘాల సభ్యులు మహిళా పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని, మరో ఐదు లక్షల మందిని ఆ దిశగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజయవాడలో తొలిసారిగా నిర్వహిస్తున్న జాతీయ సరస్ మేళా-2026ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దసరా శరన్నవరాత్రుల వేళ జాతీయ సరస్ మేళా నిర్వహించడం విజయవాడకు మరింత శోభ తెచ్చిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. మారుమూల గిరిజన ప్రాంతంలో జన్మించి ఉపాధ్యాయురాలిగా ప్రస్థానం ప్రారంభించిన ఆమె.. ఎన్నో సవాళ్లను అధిగమించి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించారని కొనియాడారు. సంకల్ప బలం, ధైర్యం ఉంటే మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఆమె నిరూపించారని తెలిపారు.

మిగతా 2లో

# ఎల్ నినో ఎఫెక్ట్‌తో

**శాస్త్రవేత్తలు చెప్పినట్లుగానే నీటి సంక్షోభం**

- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నీటి, విద్యుత్ సంక్షోభం తప్పదన్న సీఎం
- యాసంగిలో వరి సాగు చేయకుండా ఆరుతడి పంటలు వేయాలని రైతులకు విజ్ఞప్తి
- గతేడాదితో పోలిస్తే జలాశయాల్లో నీటి నిల్వలు సగానికి పడిపోయినట్లు వెల్లడి
- సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం సహకరించాలని కోరిన సీఎం రేవంత్



తెలంగాణపై ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉందని, రానున్న రోజుల్లో రాష్ట్రం కఠినమైన నీటి, విద్యుత్ కొరతను ఎదుర్కోక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఎల్ నినో విషయంలో శాస్త్రవేత్తలు అంచనా వేసినట్లుగానే పరిస్థితులు చేయిదాటిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం ప్రజల దైనందిన జీవితంపై ప్రభావం చూపుతుందని, ప్రజలు, ముఖ్యంగా రైతాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎల్ నినో పరిస్థితులపై మంత్రులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక వివరాలను వెల్లడించారు.

మిగతాది 2లో

## తెలంగాణలో పెట్టుబడులు

# పెట్టండి..

**సంపద సృష్టికర్తలకు పూర్తి సహకారం అందిస్తాం**

- పారిశ్రామికవేత్తలకు భూమి, విద్యుత్, నీటి సౌకర్యాలు
- హైదరాబాద్ పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానం
- నైపుణ్యవంతమైన మానవ వనరులు తెలంగాణకు బలం



2

తెలంగాణలో పెట్టుబడులు పెట్టి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను సింగిల్ విండో విధానం ద్వారా అందించడంతో పాటు భూమి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. హైదరాబాద్ పెట్టుబడులకు సురక్షితమైన, అనుకూలమైన గమ్యస్థానమని పేర్కొన్నారు.


2

# ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు

● ఎన్నికల అవకతవకల ఆరోపణలపై సీజేపీ నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతి ● కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనను నిలువరించాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం ● సీజేపీ ఆందోళనలో పాల్గొననున్న ఆమ్ ఆద్మీ పార్టీ ● ఇండియా కూటమి సైతం ఇదే అంశంపై పోరాటం

ఎన్నికల అక్రమాల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతించింది. అక్టోబర్ 16 (శుక్రవారం) ఢిల్లీ నడిబొడ్డున ఉన్న కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్క్‌లో జరగనున్న

# మళ్లీ దూకుడు

## పెంచిన వల్లభనేని వంశీ!



● స్థానిక ఎన్నికల వేళ మళ్లీ దూకుడు పెంచిన వల్లభనేని వంశీ ● వైసీపీ శ్రేణులతో వరుస సమావేశాలు.. కార్యకర్తల్లో ధైర్యం నింపే ప్రయత్నం ● బెదిరింపులకు భయపడేది లేదంటూ వంశీ వ్యాఖ్యలు

వైసీపీ కీలకనేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ మళ్లీ తన పాత పంథాలో రాజకీయంగా దూకుడు చూపుతున్నారు. స్థానిక ఎన్నికల్లో పార్టీని విజయ తీరాలకు చేర్చే బాధ్యతను భుజానికెత్తుకున్న వంశీ వరుసగా కేడర్ తో సమావేశాలు నిర్వహిస్తూ ధైర్యం నూరిపోస్తున్నారు. ఈ క్రమంలో ఊడత ఊపులకు తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరన్నట్లుగా వ్యాఖ్యలు చేస్తున్నారు. తనకు భయం లేదని, తన అనుచరులు కూడా భయపడొద్దు అంటూ వంశీ చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశం అవుతున్నాయి. స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కావడంతో వంశీ వరుసగా కార్యకర్తలతో సమావేశం అవుతున్నారు. ఈ క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత ప్రభుత్వంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై

మిగతాది 2లో

# మున్సిపల్ ఎన్నికలకు కూటమి సీట్ల పంపకం ఖరారు..

- 2026 మున్సిపల్ ఎన్నికలకు కూటమి సీట్ల పంపకం ఖరారు
- మొత్తం 17 కార్పొరేషన్లలో 11 టీడీపీకి, 4 జనసేనకు, 2 బీజేపీకి కేటాయింపు
- 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలలోనూ టీడీపీకి సింహభాగం
- విజయవాడ, కాకినాడ జనసేనకు.. రాజమండ్రి, అనంతపురం కార్పొరేషన్లు బీజేపీకి
- స్థానిక సమరానికి రెండేళ్ల ముందుగానే పక్కా ప్రణాళికతో సిద్ధమైన కూటమి


2

ఆంధ్రప్రదేశ్‌లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి రాబోయే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026లో జరగనున్న మున్సిపల్

# కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం..

- బొగ్గు నిల్వలు, సమీక్షల్లో నిర్లక్ష్యం జరిగిందని విమర్శ
- ఎల్‌నినో హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ
- అధికారులపై నెపం నెడుతున్నారని సీఎం తీరుపై విమర్శ
- నిషేధిత భూముల వ్యవహారాన్ని ప్రస్తావించిన హరీశ్ రావు


2

తెలంగాణలో విద్యుత్ సంక్షోభంపై రాజకీయ దుమారం మొదలైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు.

# ఎల్ నినో ఎఫెక్ట్‌తో శాస్త్రవేత్తలు చెప్పినట్లుగానే నీటి సంక్షోభం

ఎల్ నినో పరిస్థితులపై మంత్రులతో సమీక్ష నిర్వహించిన అనంతరం మీడియా సమావేశంలో ఆయన ఈ కీలక వివరాలను వెల్లడించారు. గతేడాది ఇదే సమయానికి రాష్ట్రంలోని జలాశయాల్లో 400 టీఎంసీలకు పైగా నీటి నిల్వలు ఉండగా, ప్రస్తుతం అవి కేవలం 209 టీఎంసీలకు పరిమితమయ్యాయని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. అందుబాటులో ఉన్న ఈ స్వల్ప జలాలను అత్యంత పొదుపుగా వాడుకోవాలని, తాగునీటి అవసరాలకే తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.

వచ్చే ఎనిమిది నెలల కాలం అత్యంత కీలకమని, ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రైతాంగం పరిస్థితులను అర్థం చేసుకుని సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. యాసంగి సీజన్‌లో వరి సాగును పక్కనపెట్టి, తక్కువ నీటి వినియోగంతో పండే ఆరుతడి పంటలకే మొగ్గు చూపాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా రైతులు ఈ త్యాగానికి సిద్ధపడాలని, ఒక సీజన్ పాటు వరి సాగును వాయిదా వేసుకోవాలని విన్నవించారు.

మరోవైపు, తీవ్రమైన ఉష్ణోగ్రతల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం అసాధారణ స్థాయికి చేరిందని రేవంత్ రెడ్డి తెలిపారు. సగటు డిమాండ్‌కు అదనంగా మరో 5,000 మెగావాట్ల భారం పడుతోందని, అక్టోబర్ నెలలో ఈ స్థాయిలో విద్యుత్ వాడకం జరగడం గతంలో ఎన్నడూ లేదని వివరించారు. మార్కెట్‌లో ఎంత వ్యయానికైనా విద్యుత్‌ను కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నామని, అదనపు విద్యుత్ కేటాయింపుల కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వెల్లడించారు. ఎల్ నినో సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు కేంద్రం అండగా నిలవాలని, కేంద్ర ప్రాయోజిత పథకాలలో కేంద్రం వాటాను పెంచాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి కేంద్రాలుగా గ్రామాలు

సంకల్ప బలం, ధైర్యం ఉంటే మహిళలు ఉన్నత



శిఖరాలను అధిరోహించగలరని ఆమె నిరూపించారని తెలిపారు. జాతీయ సరస్ మేళాలో 650 స్వయం సహాయక సంఘాలు పాల్గొంటున్నాయని సీఎం తెలిపారు. ఇది కేవలం 14 రోజులపాటు జరిగే ప్రదర్శన కాదని, గ్రామీణ మహిళల ఉత్పత్తులకు ఏడాది పొడవునా మార్కెట్ అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. మహిళల ఆదాయాన్ని పెంచడం, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, గ్రామీణ ఉత్పత్తులకు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం మేళా ప్రధాన ఉద్దేశమని వివరించారు. దేశంలోని వివిధ ప్రాంతాల మహిళలు తమ అనుభవాలను పంచుకోవడంతోపాటు విజయగాథలను తెలుసుకోవాలని, కొత్త వ్యాపార అవకాశాలను అన్వేషించాలని సూచించారు.

### రూ.69 వేల కోట్ల టర్నోవర్‌తో డ్వాక్రా సంఘాలు

ఆంధ్రప్రదేశ్‌లో 11 లక్షల స్వయం సహాయక సంఘాలు, 1.10 కోట్ల మంది సభ్యులు ఉన్నారని



చంద్రబాబు తెలిపారు. ఈ సంఘాల ద్వారా రూ.69 వేల కోట్ల టర్నోవర్ నమోదవుతోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులు 3.5 కోట్ల మందికి చేరుతున్నాయని వివరించారు. గతంలో వెలుగు కార్యక్రమం ద్వారా మహిళలు సంపద సృష్టించే దిశగా అడుగులు వేశారని గుర్తుచేశారు. నిన్నటి వరకు పొదుపు సంఘాలుగా ఉన్న ఎస్ హెచ్ జీలు నేడు వ్యాపార సంస్థలుగా ఎదుగుతున్నాయని.. భవిష్యత్తులో అంతర్జాతీయ బ్రాండ్లుగా మారాలని సీఎం ఆకాంక్షించారు. మహిళలు ఉద్యోగాలు కోరుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ మహిళలు తయారు చేసే ఉత్పత్తులను ఈ-కామర్స్, ఆన్‌లైన్ షాపింగ్ వేదికల ద్వారా స్వయం ఏపీ పేరుతో మార్కెటింగ్ చేస్తామని తెలిపారు. వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాలను వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ మార్కెట్ల నుంచి ప్రపంచ మార్కెట్ల వరకు మహిళల ఉత్పత్తులు చేరేలా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాలని చెప్పారు. మహిళల సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగించు కున్నప్పుడే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలమని స్పష్టం చేశారు. మహిళలను గౌరవించడం, వారి ఆలోచనలకు విలువ ఇవ్వడం, కలలను సాకారం చేసుకునేందుకు అవసరమైన అవకాశాలు, సహకారం అందించడం సమాజ బాధ్యత అని అన్నారు.

### ప్రతి గ్రామం ఉపాధి కేంద్రంగా ఎదగాలి

సంక్షేమ పథకాలతో మహిళలకు భరోసా కల్పిస్తూనే, ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం పథకంతో పిల్లల చదువుకు అండగా నిలుస్తున్నామని, దీపం పథకంతో మహిళల ఖర్చులను తగ్గిస్తున్నామని చెప్పారు. స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలు ఇప్పటివరకు 100 కోట్ల ప్రయాణాలు చేశారని వెల్లడించారు. మహిళల పేరుతో ఇళ్ల పట్టాలు సహా పలు ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం నుంచి అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలను ముందుకు తీసుకెళ్లడమే ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రతి స్వయం సహాయక సంఘం ఒక చిన్న ఆర్థిక శక్తిగా, ప్రతి మహిళ ఒక పారిశ్రామికవేత్తగా, ప్రతి గ్రామం ఉపాధి కేంద్రంగా ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. మహిళల భద్రత, ఆత్మగౌరవం, సాధికారతకు ప్రాధాన్యమిస్తూ స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధిద్దామని పిలుపునిచ్చారు. ఇంట్లోని ప్రతి మహిళను ప్రోత్సహించాలని, వారి కలలు నిజం చేసుకునేందుకు కుటుంబ సభ్యులు అండగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్రగవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని చంద్రశేఖర్, రామ్మోహన్ నాయుడు, మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, అనిత తదితరులు హాజరయ్యారు.

# మళ్లీ దూకుడు పెంచిన వల్లభనేని వంశీ!

ఈ క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గత ప్రభుత్వంలో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేయడం ద్వారా వంశీ కూటమి ప్రభుత్వానికి టార్గెట్ అయ్యారని చెబుతున్నారు. దీంతో కూటమి గెలిచిన వెంటనే ఆయన కొంత తగ్గినట్లు కనిపించినా, ప్రస్తుతం మళ్లీ పూర్తిస్థాయిలో రాజకీయాలు చేస్తూ తన దూకుడును కొనసాగిస్తున్నారని అంటున్నారు. గన్నవరం నియోజకవర్గంలో వరుస కార్యక్రమాల్లో వంశీ చేస్తున్న వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. రెండు రోజుల క్రితం తనను లోపల వేసిన వాడిని లోపలికి పంపిన నాయకుడు తనతో ఉన్నాడని చెబుతూ తనకు అండదండగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఉన్నారని, ఆయన కోసం తాను తెగించి పనిచేస్తానని స్పష్టం చేసినట్లుగా భావిస్తున్నారు. ఇక తాజాగా కూడా మాజీ సీఎం జగన్ రెడ్డి గొప్పతనాన్ని చాటిచెబుతూ వంశీ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో పార్టీని పెట్టి అధికారంలోకి వచ్చిన నాయకులు ముగ్గురే ఉన్నారని చెబుతూ, ఆ ఘనత సాధించిన నేతలుగా ఎన్టీఆర్, కేసీఆర్, జగన్ రెడ్డి పేర్లను ప్రస్తావించారు. తెలుగు రాష్ట్రాల్లో ఎందరో పార్టీలు పెట్టినా అధికారంలోకి రాలేకపోయారని, కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రం తన విస్తృత జనాకర్షణతో పార్టీని గెలిపించుకోగలిగారని వంశీ కొనియాడారు. మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఇక ఇదే సమయంలో ఆయన బెదిరింపులకు లొంగేది లేదు అన్నట్లు చేసిన వ్యాఖ్యలు అగ్గిరాజేస్తున్నాయి. ఇప్పటికే పలు కేసుల ఎదుర్కొని, జైలుకు వెళ్లి వచ్చిన వంశీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వాన్ని, ప్రభుత్వ పెద్దలను తన ట్రాప్ లోకి లాగే ప్రయత్నం చేస్తున్నారని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తన విమర్శలకు సమాధానం చెప్పలేని విధంగా మాటల బాణాలు విసరడం ద్వారా ప్రజల్లో తన పట్ల సానుభూతి పెంచుకోవాలని వంశీ వ్యూహంగా ఉందని అంటున్నారు. ఒకవేళ కూటమి ప్రభుత్వం మళ్లీ కేసులు నమోదు చేయించి అరెస్టు చేసేందుకు ప్రయత్నించినా, అది తనకు అనుకూలంగా మారుతుందని ఆయన భావిస్తున్నట్లుగా కనిపిస్తోందని అంటున్నారు. లేనిపక్షంలో తన మాటలతో వైసీపీ కార్యకర్తల్లో ఉత్తేజం నింపి ప్రభుత్వంపై దూకుడుగా పోటీ చేసేందుకు పనికొస్తుందన్న ఆలోచన కూడా ఉండొచ్చని అంటున్నారు. మొత్తానికి మాజీ ఎమ్మెల్యే వల్లభనేని తాజా వ్యూహం రాజకీయంగా ఆసక్తి రేపుతోందని అంటున్నారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

(మొదటి పేజీ తరువాయి)

హైటెక్స్‌లో నిర్వహించిన సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్ గ్లోబల్ బిజినెస్ మీట్--2026లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. సమాఖ్య చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తాను గార్డియన్‌గా వ్యవహరిస్తానని, రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. సంపద సృష్టికర్తలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.

### పెట్టుబడులకు అనుకూల వాతావరణం

తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనేక అనుకూలతలు ఉన్నాయని భట్టి విక్రమార్క తెలిపారు. శాంతిభద్రతలు, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, అనుకూలమైన వ్యాపార వాతావరణం హైదరాబాద్‌ను పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా నిలుపుతున్నాయని పేర్కొన్నారు. దేశంలో భౌగోళికంగా అనుకూలమైన ప్రాంతంలో తెలంగాణ ఉండటం, పారిశ్రామిక అవసరాలకు తగిన భూమి అందుబాటులో ఉండటం, విద్యాసంస్థల ద్వారా నైపుణ్యవంతమైన మానవ వనరులు అభివృద్ధి చెందడం రాష్ట్రానికి ప్రధాన బలాలని వివరించారు. ఈ అవకాశాలను వినియోగించుకుని పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని డిప్యూటీ సీఎం కోరారు.

# కరెంట్ కోతలకు మీ వైఫల్యమే కారణం..

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అధికారులపై నెపం నెడుతున్నారని ఆరోపించారు. అధికారులు, ప్రజలు కలిసి మీ ఉద్యోగం ఊడగొట్టకుండా చూసుకోవాలంటూ సీఎం రేవంత్‌ను హెచ్చరించారు. రాష్ట్రంలో కరెంట్ కోతలకు, విద్యుత్ సంక్షోభానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్ రావు విమర్శించారు. కనీసం బొగ్గు నిల్వలు సిద్ధం చేసుకోలేదని, విద్యుత్ రంగంపై సరైన సమీక్షలు నిర్వహించలేదని ఆరోపించారు. తొమ్మిది నెలలుగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ శాఖ, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఇప్పుడు కోతలు మొదలయ్యాక అధికారులను సస్పెండ్ చేస్తామంటూ బెదిరించడం సరికాదని వ్యాఖ్యానించారు. నిషేధిత భూముల జాబితా వ్యవహారంలోనూ ప్రభుత్వం తప్పును అధికారులపైకి నెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. ఇప్పుడు విద్యుత్ సంక్షోభం విషయంలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని విమర్శించారు. ఎల్‌నినోను కొవిడ్ లాంటి విపత్తుతో సీఎం పోల్చడంపైనా హరీశ్ రావు స్పందించారు. వీటన్నింటికంటే మీ పాలనే పెద్ద విపత్తు అని ఎందుకు గుర్తించడం లేదంటూ ప్రశ్నించారు. అధికారుల ఉద్యోగాలు తీసేస్తామని హెచ్చరించే ముందు ప్రభుత్వం తన వైఫల్యాలను గుర్తించాలని హితవు పలికారు.

# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం..

(మొదటి పేజీ తరువాయి)

భారత్-అమెరికా మధ్య దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కీలక పురోగతి లభించింది. ఇరు దేశాల మధ్య ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌లో మొదటి దశ ఖరారైందని, ప్రస్తుతం ఇది న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్టింగ్) దశలో ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ వివరాలను పంచుకున్నారు. "అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించి తొలి విడత చర్చలు ఫలప్రదమయ్యాయి. ప్రస్తుతం దీనికి తుది మెరుగులు దిద్దుతున్నాం. చట్టపరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత, మన పోటీ దేశాలతో పోలిస్తే భారత్‌కు స్పష్టమైన ప్రయోజనాలు చేకూరేలా ఈ ఒప్పందాన్ని అమలు చేస్తాం" అని పీయూష్ గోయల్ వివరించారు. ఇదే విషయంపై వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ స్పందిస్తూ, చర్చలు సానుకూల దిశలో సాగుతున్నాయని, వీలైనంత త్వరగా ఒప్పందం కొలిక్కి వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అమెరికాలో టారిఫ్ విధానంపై మరింత స్పష్టత వచ్చిన తర్వాత ఈ ప్రక్రియ వేగవంతమవుతుందని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం ఈ ఒప్పందంపై ఆశాభావం వ్యక్తం చేశారు. చర్చలు తుది దశకు (ల్యాండింగ్ పాయింట్) చేరుకుంటున్నాయని, ఇరు దేశాల మధ్య ఉన్న వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఎలాంటి మార్పు లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందం ద్వారా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌కు దక్కే అదనపు ప్రయోజనాలే కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) జేమీసన్ గ్రీర్ ఇటీవల మాట్లాడుతూ, ఈ ఒప్పందాన్ని ఖరారు చేసేందుకు ఇరు దేశాలు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నప్పటికీ, ఇది వెంటనే కార్యరూపం దాల్చే అవకాశం లేదని అభిప్రాయపడ్డారు. ఇంకా పరిష్కారం కాని కొన్ని అంశాలపై ఇరు దేశాల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. టారిఫ్ సమస్యలు, ఇతర అడ్డంకులను తొలగించి, ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే లక్ష్యంతో 2025 ప్రారంభం నుంచి భారత్, అమెరికా మధ్య ఈ చర్చలు సాగుతున్నాయి. గతంలో అమెరికా విధించిన సుంకాలు, హెచ్1బీ వీసా ఫీజుల పెంపు, గ్రీన్ కార్డ్ ప్రాసెసింగ్‌పై ఆంక్షల వంటి పరిణామాలు ఇరు దేశాల సంబంధాలపై ప్రభావం చూపిన నేపథ్యంలో, తాజా పరిణామం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

# ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు

అక్టోబర్ 16 (శుక్రవారం) ఢిల్లీ నడిబొడ్డున ఉన్న కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్కులో జరగనున్న ఈ ఆందోళనను నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. నిరసనను చట్టప్రకారం నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు ఇచ్చిన హామీని కోర్టు నమోదు చేసుకుంది. దసరా పండుగ సీజన్‌లో ఈ నిరసన వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, తద్వారా తీవ్రంగా నష్టపోతామని ఓ వీధి వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. కన్నాట్ ప్లేస్ నిరసనలకు వేదిక కాదని, ఈ ఆందోళనను నిలిపివేయాలని ఆయన తరపు న్యాయవాది వాదించారు. అయితే, సీజేపీ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలు విన్న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మలతో కూడిన ధర్మాసనం, నిరసనను నిలిపివేయడానికి నిరాకరించింది.

# మున్సిపల్ ఎన్నికల సీట్ల పంపకంపై ఉత్కంఠ!

ఎన్నికల కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకం ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు గాను ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో స్పష్టతనిస్తూ కూటమి నాయకత్వం తుది నిర్ణయం తీసుకుంది. ఈ పంపకాల్లో, ఇటీవలి సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే తెలుగుదేశం పార్టీకి సింహభాగం దక్కింది.

### కార్పొరేషన్ల కేటాయింపు ఇలా..

రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల విషయానికి వస్తే, టీడీపీ 11 స్థానాల్లో పోటీ చేయనుంది. జనసేన పార్టీకి 4, బీజేపీకి 2 కార్పొరేషన్లను కేటాయించారు. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి కీలక నగరాల భవిష్యత్తును ఈ పంపకం నిర్దేశించనుంది. విశాఖ, గుంటూరు, తిరుపతి, మచిలీపట్నం వంటి ప్రధాన కార్పొరేషన్లను టీడీపీ తన వద్ద ఉంచుకోగా, విజయవాడ, కాకినాడ, శ్రీకాకుళం, ఏలూరు కార్పొరేషన్లలో జనసేన అభ్యర్థులు బరిలోకి దిగనున్నారు. ఇక, రాజమహేంద్రవరం, అనంతపురం కార్పొరేషన్లను బీజేపీకి కేటాయించారు.

మున్సిపల్ కార్పొరేషన్ల జాబితా (17) శ్రీకాకుళం -- జనసేన విజయనగరం -- తెలుగుదేశం గ్రేటర్ విశాఖపట్నం -- తెలుగుదేశం కాకినాడ -- జనసేన రాజమహేంద్రవరం -- భారతీయ జనతా పార్టీ ఏలూరు -- జనసేన మచిలీపట్నం -- తెలుగుదేశం విజయవాడ -- జనసేన మంగళగిరి--తాడేపల్లి -- తెలుగుదేశం గుంటూరు -- తెలుగుదేశం ఒంగోలు -- తెలుగుదేశ నెల్లూరు -- తెలుగుదేశం కడప -- తెలుగుదేశం కర్నూలు -- తెలుగుదేశం అనంతపురం -- భారతీయ జనతా పార్టీ తిరుపతి -- తెలుగుదేశం చిత్తూరు -- తెలుగుదేశం మున్సిపాలిటీలు, నగర పంచాయతీల జాబితా (106) ప్రచారంలో ఉన్న మరో జాబితాలో 106 పట్టణ స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీకి 78, జనసేనకు 21, భారతీయ జనతా పార్టీకి 7 స్థానాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. జిల్లాల వారీగా ఆ జాబితా ఇలా ఉంది. ఇచ్ఛాపురం (శ్రీకాకుళం) -- తెలుగుదేశం పలాస--కాశీబుగ్గ (శ్రీకాకుళం) -- తెలుగుదేశం ఆమదాలవలస (శ్రీకాకుళం) -- తెలుగుదేశం రాజాం (విజయనగరం) -- జనసేన పాలకొండ (పార్వతీపురం మన్యం) -- జనసేన పార్వతీపురం (పార్వతీపురం మన్యం) -- తెలుగుదేశం సాలూరు (పార్వతీపురం మన్యం) -- జనసేన బొబ్బిలి (విజయనగరం) -- తెలుగుదేశం నెల్లిమర్ల (విజయనగరం) -- భారతీయ జనతా పార్టీ యలమంచిలి (అనకాపల్లి) -- భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం (అనకాపల్లి) -- తెలుగుదేశం తుని (కాకినాడ) -- జనసేన ఏలేశ్వరం (కాకినాడ) -- తెలుగుదేశం గొల్లప్రోలు (కాకినాడ) -- జనసేన పిఠాపురం (కాకినాడ) -- జనసేన పెద్దాపురం (కాకినాడ) -- తెలుగుదేశం సామర్లకోట (కాకినాడ) -- జనసేన రామచంద్రపురం (డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ) -- తెలుగుదేశం ముమ్మిడివరం (డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ) -- జనసేన అమలాపురం (డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ) -- జనసేన మండపేట (తూర్పు గోదావరి) -- తెలుగుదేశం కొవ్వూరు (తూర్పు గోదావరి) -- తెలుగుదేశం నిడదవోలు (తూర్పు గోదావరి) -- జనసేన పాలకొల్లు (పశ్చిమ గోదావరి) -- తెలుగుదేశం నరసాపురం (పశ్చిమ గోదావరి) -- జనసేన భీమవరం (పశ్చిమ గోదావరి) -- జనసేన ఆకివీడు (పశ్చిమ గోదావరి) -- తెలుగుదేశం తణుకు (పశ్చిమ గోదావరి) -- తెలుగుదేశం తాడేపల్లిగూడెం (పశ్చిమ గోదావరి) -- జనసేన చింతలపూడి (ఏలూరు) -- తెలుగుదేశం జంగారెడ్డిగూడెం (ఏలూరు) -- తెలుగుదేశం తిరువూరు (ఎన్టీఆర్) -- జనసేన నూజివీడు (ఏలూరు) -- తెలుగుదేశం గుడివాడ (కృష్ణా) -- తెలుగుదేశం పెడన (కృష్ణా) -- జనసేన తాడిగడప (కృష్ణా) -- తెలుగుదేశం ఉయ్యూరు (కృష్ణా) -- తెలుగుదేశం కొండపల్లి (ఎన్టీఆర్) -- తెలుగుదేశం నందిగామ (ఎన్టీఆర్) -- తెలుగుదేశం జగ్గయ్యపేట (ఎన్టీఆర్) -- తెలుగుదేశం పొన్నూరు (గుంటూరు) -- తెలుగుదేశం రేపల్లె (బాపట్ల) -- తెలుగుదేశం తెనాలి (గుంటూరు) -- జనసేన బాపట్ల (బాపట్ల) -- భారతీయ జనతా పార్టీ చిలకలూరిపేట (పల్నాడు) -- జనసేన నరసరావుపేట (పల్నాడు) -- తెలుగుదేశం సత్తెనపల్లి (పల్నాడు) -- తెలుగుదేశం వినుకొండ (పల్నాడు) -- తెలుగుదేశం దాచేపల్లి (పల్నాడు) -- తెలుగుదేశం గురజాల (పల్నాడు) -- తెలుగుదేశం పిడుగురాళ్ల (పల్నాడు) -- తెలుగుదేశం మాచర్ల (పల్నాడు) -- తెలుగుదేశం దర్శి (ప్రకాశం) -- జనసేనఅద్దంకి (ప్రకాశం) -- తెలుగుదేశం చీరాల (బాపట్ల) -- తెలుగుదేశం చీమకుర్తి (ప్రకాశం) -- తెలుగుదేశం కందుకూరు (ప్రకాశం) -- తెలుగుదేశం మార్కాపురం (ప్రకాశం) -- తెలుగుదేశ పొదిలి (ప్రకాశం) -- తెలుగుదేశం గిద్దలూరు (ప్రకాశం) -- భారతీయ జనతా పార్టీ కనిగిరి (ప్రకాశం) -- తెలుగుదేశం అల్లూరు (ఎస్పీఎస్ నెల్లూరు) -- తెలుగుదేశం కావలి (ఎస్పీఎస్ నెల్లూరు) -- భారతీయ జనతా పార్టీ ఆత్మకూరు (ఎస్పీఎస్ నెల్లూరు) -- తెలుగుదేశం బుచ్చిరెడ్డిపాలెం (ఎస్పీఎస్ నెల్లూరు) -- తెలుగుదేశం గూడూరు (తిరుపతి) -- తెలుగుదేశం నాయుడుపేట (తిరుపతి) -- తెలుగుదేశం సూళ్లూరుపేట (తిరుపతి) -- తెలుగుదేశం వెంకటగిరి (తిరుపతి) -- తెలుగుదేశం బద్వేలు (వైఎస్సార్) -- తెలుగుదేశంరాజంపేట (అన్నమయ్య) -- తెలుగుదేశం రాయచోటి (అన్నమయ్య) -- తెలుగుదేశం పులివెందుల (వైఎస్సార్) -- తెలుగుదేశం కమలాపురం (వైఎస్సార్) -- తెలుగుదేశం జమ్మలమడుగు (వైఎస్సార్) -- తెలుగుదేశం ఎర్రగుంట్ల (వైఎస్సార్) -- భారతీయ జనతా పార్టీ ప్రొద్దుటూరు (వైఎస్సార్) -- తెలుగుదేశం మైదుకూరు (వైఎస్సార్) -- తెలుగుదేశం ఆళ్లగడ్డ (నంద్యాల) -- తెలుగుదేశం ఆత్మకూరు (కర్నూలు) -- తెలుగుదేశం నందికొట్కూరు (నంద్యాల) -- తెలుగుదేశం నంద్యాల (నంద్యాల) -- తెలుగుదేశం బేతంచెర్ల (నంద్యాల) -- తెలుగుదేశం డోన్ (నంద్యాల) -- తెలుగుదేశం గూడూరు (కర్నూలు) -- భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు (కర్నూలు) -- తెలుగుదేశం ఆదోని (కర్నూలు) -- తెలుగుదేశం రాయదుర్గం (అనంతపురం) -- తెలుగుదేశం గుత్తి (అనంతపురం) -- తెలుగుదేశ గుంతకల్లు (అనంతపురం) -- తెలుగుదేశ తాడిపత్రి (అనంతపురం) -- తెలుగుదేశం కళ్యాణదుర్గం (అనంతపురం) -- తెలుగుదేశం మడకశిర (శ్రీ సత్యసాయి) -- జనసేన హిందూపురం (శ్రీ సత్యసాయి) -- తెలుగుదేశం పెనుకొండ (శ్రీ సత్యసాయి) -- తెలుగుదేశం పుట్టపర్తి (శ్రీ సత్యసాయి) -- జనసేన ధర్మవరం (శ్రీ సత్యసాయి) -- తెలుగుదేశం కదిరి (శ్రీ సత్యసాయి) -- తెలుగుదేశం బి.కొత్తకోట (అన్నమయ్య) -- తెలుగుదేశం మదనపల్లె (అన్నమయ్య) -- తెలుగుదేశం పుంగనూరు (చిత్తూరు) -- తెలుగుదేశం శ్రీకాళహస్తి (తిరుపతి) -- తెలుగుదేశం నగరి (చిత్తూరు) -- తెలుగుదేశం పుత్తూరు (తిరుపతి) -- జనసేన పలమనేరు (చిత్తూరు) -- తెలుగుదేశం కుప్పం (చిత్తూరు) -- తెలుగుదేశం అధికారిక ప్రకటనపై ఉత్కంఠ ఈ జాబితాలో పేర్కొన్న లెక్కల ప్రకారం 123 పట్టణ స్థానిక సంస్థల్లో తెలుగుదేశం పార్టీకి 89, జనసేనకు 25, భారతీయ జనతా పార్టీకి 9 స్థానాలు దక్కినట్లు అవుతుంది. అయితే, సీట్ల సర్దుబాటుపై భిన్నమైన వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలనే అంశంపై అధికారిక ప్రకటన వచ్చిన తర్వాతే తుది వివరాలపై స్పష్టత రానుంది.

# నంద్యాలలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన..
## అధికార పార్టీ బ్యానర్లను ఎందుకు తొలగించలేదు?

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని స్థానిక సాయిబాబా నగర్





నూనెపల్లె ఫ్లైఓవర్ వద్ద టిడిపి నాయకుల ఫ్లెక్సీలు అధికారుల నిమ్మకు నీరెత్తిన వైఖరిపై రాజకీయ నాయకులు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ ఇ సి) నోటిఫికేషన్ విడుదల చేయడంతోనే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నియామావళి) తక్షణమే అమల్లోకి వచ్చింది. అయితే నంద్యాల పట్టణంలో మాత్రం ఎన్నికల నిబంధనల అమలు పట్ల అధికారులు ప్రదర్శిస్తున్న అలసత్వం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పట్టణంలో ఎన్నికల నిబంధనలను పటిష్టంగా అమలు చేయాల్సిన అధికారులు, అధికార పార్టీ నాయకుల బ్యానర్లను తొలగించడంలో జాప్యం వహించడంపై స్థానిక ప్రజలతో పాటు ఇతర రాజకీయ పార్టీల నాయకులు బహిరంగంగానే నిలదీస్తున్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారా? లేక నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారా? అని ప్రశ్నిస్తున్నారు.

## రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ తో ఏవీ సుబ్బారెడ్డి భేటీ.

-స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణపై సుదీర్ఘ చర్చ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర




న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను నంద్యాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు మరియు నియోజకవర్గ పరిధిలోని పలు కీలక రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు సమన్వయంతో కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను మరింత బలోపేతం చేయాలని వారు చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కొప్పుల శివ నాగిరెడ్డి , మునగాల విశ్వనాథ్ రెడ్డి, పబ్బతి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఫారుక్ నగర్‌లో రాజకీయ సమీకరణాలపై చర్చ.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానన్న మస్తాన్ బాబా.. వైసీపీ టికెట్‌పై ఆసక్తి? ఫారుక్ నగర్: స్థానిక రాజకీయాల్లో మస్తాన్ బాబా పోటీ అంశం చర్చనీయాంశంగా మారింది. ఫారుక్ నగర్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని గతంలో ప్రకటించినట్లు సమాచారం. అయితే, ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) నాయకత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.

వైసీపీ నుంచి టికెట్ లభిస్తే ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు మస్తాన్ బాబా ఆసక్తి చూపుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. ఒకవేళ పార్టీ టికెట్ కేటాయించకపోతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారా? లేక పార్టీ నిర్ణయానికి అనుగుణంగా ముందుకు సాగుతారా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్ స్థానాల స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

దొర్నిపాడు అక్టోబర్ 15 పల్లె వెలుగు న్యూస్ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జర పబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి సర్పంచ్ ,స్థానాల స్థానిక ఎన్నికల రిజర్వేషన్లకు సంబంధించి న గెజిట్ ను గురువారం కలెక్టర్ రాజకుమార్ గనియా విడుదల చేసినట్లు దొర్నిపాడు ఎంపీడీవో సావిత్రి తెలిపారు,ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దొర్నిపాడు ఎంపిటిసి బీసీ జనరల్ , గోవిం దిన్నె బీసీ మహిళ , క్రిష్టిపాడు ఎస్సీ జనరల్, గుండుపాపల ఎస్సీ మహిళా, చాకరాజు వేముల జనరల్ మహిళ , అమ్మి రెడ్డినగర్ఓసిజనరల్ రామచంద్రాపురం ఓసి జనరల్ అదేవిధంగా సర్పంచి స్థానాలకు అమ్మిరెడ్డి నగర్ అన్ రిజర్వ్ అర్జునాపురం ఎస్సీ, బురారెడ్డి పల్లె రిజర్వ్ మహిళ,చాకరాజు వేములబీసీ మహిళ, దొర్నిపాడు మహిళ,గుండుపాపల రిజర్వుడ్ మహిళ,కొండాపురం రిజర్వుడ్ మహిళ,క్రిష్టిపాడు ఎస్సీ మహిళ రామచంద్రపురం అన్ రిజర్వుడు గోవిందిన్నె బీసీ జనరల్, కొత్తపల్లె ఎస్సీ మహిళ ఈ గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్ ఖరారు అయినట్లు ఆమె తెలిపారు

# స్థానిక ఎన్నికలే లక్ష్యం..
## ప్రతి పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలి.

- పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలి.
- ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి.

ఆలూరు (పల్లె వెలుగు): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆలూరు మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీలో పార్టీ విజయానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

ఆలూరు మండల కేంద్రంలోని ఉమా కళ్యాణ మండపంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన మండల స్థాయి పార్టీ విస్తృత సమావేశంలో ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తాను, పార్టీ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేస్తూ గ్రామస్థాయిలో పార్టీ పునాదులను మరింత పటిష్టం చేయాలని సూచించారు.

పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తామని పేర్కొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడంతో పాటు నాయకులు, అండగా నిలుస్తూ, అందరినీ కలుపుకొని



కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంచుకోవాలని అన్నారు. గ్రామగ్రామాన పార్టీ శ్రేణులను సమీకరిస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల పక్షాన నిలబడి వారి నమ్మకాన్ని పొందాలని, పార్టీ కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తకు ముందుకు సాగడమే లక్ష్యమని స్పష్టం చేశారు. నాయకత్వం, కార్యకర్తల మధ్య అనుబంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పార్టీని బలంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఈ సమావేశంలో ఆలూరు మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా కార్యకర్తలు, బీవీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి.

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా అమలు చేయాలి.
- ఎన్నికల విధివిధానాలు, నిబంధనలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి.
- ఎన్నికల నిర్వహణలో సమన్వయం, పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి కీలకం.
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా, సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసే మార్గదర్శకాలు, నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలని స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నంద్యాల జిల్లాలోని అర్బన్ లోకల్ బాడీస్ పరిధిలో ఎన్నికల అధికారులు, అదనపు ఎన్నికల అధికారులకు నిర్వహించిన ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలు, ఎన్నికల ప్రక్రియలోని వివిధ దశలు, సంబంధిత నిబంధనలు, విధివిధానాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావులేకుండా ముందస్తు




ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో విధుల కేటాయింపు, అధికారుల మధ్య సమన్వయం, ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ, నిబంధనల అమలు వంటి అంశాలపై అధికారులు స్పష్టమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎదురయ్యే సందేహాలను శిక్షణ సమయంలోనే నివృత్తి చేసుకుని, విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల



నిర్వహణకు సంబంధించి ఉన్నతాధికారుల నుంచి అందే ఆదేశాలను సకాలంలో అమలు చేస్తూ, అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరస్పరం సమన్వయం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనదని పేర్కొంటూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించి, ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేలా సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ట్రైనీ కలెక్టర్ ప్రియాంక, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా అధికారులు ఆరు మున్సిపాలిటీల కమిషనర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏ ఎస్ పి సుస్మిత

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 15: నంద్యాల అడిషనల్ ఎస్పీ సుస్మిత రంగనాథన్ గురువారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామ సమీపంలోని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. రెండు రోజుల క్రితం ఈర్నపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసి సభ్యురాలు ఎర్రం పార్వతమ్మ అనే మహిళపై గుర్తు తెలియని వ్యక్తి దాడి చేసి ఆమె మెడలో ఉన్న బంగారు తాళిబొట్టు గొలుసును ఎత్తుకెళ్లిన సంఘటన విధితమే. ఈ కేసుకు సంబంధించిన సంఘటన స్థలాన్ని ఏ ఎస్ పి సుస్మిత తో పాటు నంద్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. జరిగిన సంఘటనపై ఆ ప్రాంతంలో విచారించినట్లుగా తెలుస్తోంది. నిందితుని ఆచూకీ కొరకు పోలీసు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపడుతున్నాయి. బండి ఆత్మకూరు సుధాకర్ రెడ్డి ఈ విషయంపై విచారణ నిర్వహిస్తున్నారు

### బాధితురాలిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా



ఈర్నపాడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యురాలు ఎర్రం పార్వతమ్మను శ్రీశైలం మాజీ శాసనసభ్యుడు శిల్పా చక్రపాణి రెడ్డి పరామర్శించారు. గురువారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పార్వతమ్మను శిల్పాతో పాటు మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు దే రెడ్డి చిన్న సంజీవరెడ్డి తో పాటు పలువురు నాయకులు ఆమెను పరామర్శించి, జరిగిన సంఘటన గురించి ఆమెను అడిగి తెలుసుకున్నారు. నిందితుడు పార్వతమ్మను అత్యంత పైశాచికంగా చితకబాదినట్లుగా తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఆమెకు ముక్కులో ఎముకలు విరిగిపోయినట్లుగా తెలుస్తూ ఉంది. ఆమెకు మెరుగైన చికిత్సను అందించేందుకు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆమె సన్నిహితులు పేర్కొంటున్నారు.

# ఆర్టీసీ జే ఎం డి నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ ఆకస్మిక తనిఖీ.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఆర్ఎం, డిఎం కు ఆదేశాలు జారీ బస్సులు ప్రయాణికుల కోసం కు ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్







నంద్యాల జిల్లా కేంద్రమైన నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ జే ఎం డి శివ ప్రసాద్ నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ నందు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎండి మాట్లాడుతూ నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న ప్రయాణికుల సమస్యలపై ఆరా తీసి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని చేశారు. ప్రయాణికులు ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ఆత్మకూరు డిపోకు చెందిన బస్సులు నంద్యాల పట్టణంలోని ఎన్టీఆర్ షాదిఖాన వద్ద ప్రయాణికులు దిగడానికి, నిలబెట్టడం లేదని ప్రయాణికులు జెఎండి దృష్టికి తీసుకువెళ్లారు. ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ , ఆర్ ఎం , డి ఎం తో చర్చించగా ఆర్ఎం, డీఎం పట్టణంలోని ఎన్టీఆర్ షాది ఖానా వద్ద ఎక్కడానికి, దిగడానికి బస్సులు నిలబెట్టే విధముగా కండక్టర్లకు, డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రయాణికులు నంద్యాల నుండి గుత్తి, డోన్, గుంతకల్ సర్వీసును రద్దు చేసిన విషయం జే ఎం డి దృష్టికి తీసుకువెళ్లగా జే ఎం డి స్పందించి త్వరలో గుత్తి, డోన్ , గుంతకల్ సర్వీస్ పునర్దించాలని డిపో మేనేజర్ ఆవరణలో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను కూడా పరిశీలించి ప్రయాణికులకు అసౌకర్యం లేకుండా శుభ్రంగా ఉంచాలని తెలిపారు. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికుల కోసం 99 సర్వీసులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ తో పాటు ఆర్ఎం నంద్యాల ఆర్టీసీ డిపో డిఎం ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# కలాం జీవితం నేటి తరానికి ఆదర్శం

బనగానపల్లె , అక్టోబర్ 15, పల్లెవెలుగు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జీవితం నేటి తరానికి ఆదర్శమని గ్రామపంచాయతీ ఈవో మురళి మోహన్, ముస్లిం మైనార్టీ నాయకులు న్యాయవాది ఎస్ ఎం డి రఫీ లు పేర్కొన్నారు గురువారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి గ్రామ పంచాయతీ ఈవో మురళి మోహన్, న్యాయవాది ఎస్ ఎం డి రఫీ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలోని కోట్లాది మంది యువత హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించి జీవితంలో ఎన్నో సమస్యలను ఆర్థిక, సామాజిక ఇబ్బందులను ఎదుర్కొని దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా దేశానికి సేవ చేశారని కొనియాడారు. అబ్దుల్ కలాం జీవిత ప్రయాణం ప్రతి విద్యార్థికి కరదీపిక అన్నారు. తమిళనాడులోని రామేశ్వరంలో అక్టోబర్ 15, 1931న జన్మించిన కలాం తన బాల్యంలో ఎంతో





సాధారణంగా, కష్టాలతో గడిపారని,కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా నిలిచేందుకు ఆయన చిన్నతనంలో పేపర్ బాయ్ గా పని చేశారని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువును ఆపకుండా శాస్త్రవేత్తగా ఎదిగారని, దేశానికి ఎనలేని సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమం లో ముస్లిం మైనార్టీ నాయకులు అహమ్మద్ హుసేన్, నవంద్, ముజీబ్, అన్వర్, ఇర్ఫాన్,షబ్బీర్,అజయ్,గౌండ మాబాషా,దస్తగిరి, గౌండ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మోగిన నగారా...

## పంచాయతీల రిజర్వేషన్ల జాబితా విడుదల...

రుద్రవరం.పల్లె వెలుగు : త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి గ్రామ పంచాయతీల సర్పంచుల రిజర్వేషన్ల జాబితాను అధికారులు విడుదల చేశారు. సర్పంచుల రిజర్వేషన్లు ప్రకటన వెలువడడంతో పంచాయతీలలో ఎన్నికల సందడి మొదలైంది. రుద్రవరం మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు కులాల వారీగా సర్పంచుల రిజర్వేషన్ల జాబితాను గురువారం ప్రకటించారు.

ఆలమూరు గ్రామ పంచాయతీకి అన్ రిజర్వుడ్,
బీరవోలు ఎస్సీ మహిళ, చందలూరు ఎస్సీ మహిళ,
చిలకలూరు బీసీ మహిళ, చిన్నకంబలూరు అన్ రిజర్వుడ్ మహిళ,
చిత్రేనిపల్లె అన్ రిజర్వుడ్,
డి కొట్టాల అన్ రిజర్వుడ్ మహిళ,
హరినగరం ఎస్టి, కొండమాయపల్లె అన్ రిజర్వుడ్ మహిళ, కోటకొండ అన్ రిజర్వుడు, మందలూరు ఎస్సీ, ముత్తలూరు అన్ రిజర్వుడు, నరసాపురం అన్ రిజర్వుడ్, పెద్దకంబలూరు బీసీ,




పేరూరు అన్ రిజర్వుడ్ మహిళ,
ఆర్ నాగులవరం ఎస్సీ, రుద్రవరం బీసీ,
శ్రీరంగాపురం బీసీ మహిళ,
టి లింగందిన్నె ఎస్సీ, యల్లావత్తుల అన్ రిజర్వుడు మహిళ కు కేటాయించినట్లు అధికారులు ప్రకటించారు. సర్పంచుల రిజర్వేషన్లతో పాటు ఆయా పంచాయతీలలో వార్డుల వారీగా రిజర్వేషన్ల జాబితాను ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అధికార యంత్రాంగం నిమగ్నమయింది.

# నేతల విగ్రహాలకు ముసుగులు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 15: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆయా పార్టీల ప్రధాన రాజకీయ నేతల విగ్రహాలకు అధికారులు ముసుగులు వేసే పనికి పూనుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రిజర్వేషన్ ప్రక్రియ అమలులోకి వచ్చిన నాటి నుండి ఆయా గ్రామాలలో ఉన్న విగ్రహాలకు ముసుగులు వేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాలలో ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నందమూరి తారకరామారావు విగ్రహాలకు పంచాయతీ అధికారులు గురువారం ముసుగులు తొడిగేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించి విగ్రహాలకు ముసుగులు వేయడంలో అలసత్వం ప్రదర్శిస్తే కమిషన్ అటువంటి అధికారులపై సస్పెన్షన్ వేటు వేసే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ సిబ్బంది బస్టాండ్ లోని విగ్రహాలకు ముసుగులు వేశారు.

---



# మహానంది ఎస్ఐగా శివాంజల్



మహానంది, పల్లె వెలుగు మహానంది నూతన ఎస్సైగా ఎల్. శివాంజల్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యారు. శివాంజల్ కర్నూల్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి మహానందికి బదిలీ పై వచ్చారు. ఎస్ఐ మాట్లాడుతూ.. మహానంది మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# విద్యుత్ శాఖ ఏఈగా శివశంకర్



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం విద్యుత్ శాఖ ఏఈ గా సి. శివశంకర్ నియామకమయ్యారు. గురువారం మహానంది ఇంచార్జ్ ఏ ఈ ప్రభాకర్ రెడ్డి నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మహానంది క్షేత్రంలో స్వామి అమ్మవార్లను దర్శించుకొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సిబ్బంది శివశంకర్ ను స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలో రైతుల విద్యుత్ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.

# డాక్టర్ గుర్రాల రవికృష్ణ కుమారుడు సాయి నాగ చైతన్య ప్రియన్ ,(29) కన్నుమూత .

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రముఖ వైద్యులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,




నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, లయన్స్ అంతర్జాతీయ సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ గుర్రాల రవికృష్ణ కుమారుడు గుర్రాల సాయి నాగ చైతన్య ప్రియన్ (29) గురువారం తెల్లవారుజామున అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నప్పటికీ పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. 1997 సెప్టెంబర్ 19న జన్మించిన చైతన్య ప్రియన్ అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ విషాద సమయంలో డాక్టర్ కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని, చైతన్య ప్రియన్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనసారా పల్లె వెలుగు దినపత్రిక యాజమాన్యం, నంద్యాల జిల్లా రిపోర్టర్లు ప్రార్థిస్తున్నాము.

# కాత్యాయని దేవిగా వాసవి కన్యకా పరమేశ్వరి



గడివేముల:మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆశ్వయుజ శుద్ధ పంచమి గురువారం నాడు జేష్ట నక్షత్రం నందు శ్రీమత్ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు కాత్యాయిని దేవిగా దర్శనమిచ్చారు. కాత్యాయని దేవి రూపంలో ఉన్న శ్రీ మత్ వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు కుంకుమార్చన నిర్వహించారు. ఆలయ అర్చకులు వసంత లక్ష్మి మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆశ్వయుజ శుద్ధ పంచమి అనురాధ నక్షత్రం నందు ఈ రోజు అనగా గురువారం రోజున శ్రీకాత్యాయనీదేవిగా అలంకరించడం జరిగిందని. పూర్వం 'కత' అనే మహర్షికి దేవి ఉపాసనవల్ల ఒక కుమారుడు జన్మించాడు. అతడికి "కాత్య' అనే పేరు పెట్టి అల్లారు ముద్దుగా పెంచుకోసాగిన తరుణంలో తపశ్శక్తి సంపన్నుడు కావాలన్న కాంక్ష అతనిలో పెరిగింది. జగన్మాతనే పుత్రికగా పొందాలని తన కోరికను బయట పెట్టిన తరుణంలో అమ్మవారు కాత్యయనుడి పుత్రికగా జన్మించింది. దీంతో ఆమెకు కాత్యాయనిదేవి అని పేరువచ్చింది. మహిషాసురుని అంతమొందించిన తరువాత ముక్కోటి దేవతలు మరియు త్రిమూర్తుల తేజస్సుల అంశతో కాత్యాయనీ దేవికి శక్తిని ప్రసాదించి లోకకళ్యాణం కావించారన్నారు.నాటి నుంచి కాత్యాయనీ దేవి భక్తుల పాలిట కల్పవల్లిగా చతుర్విధ పురుషార్థాలు భక్తులకు ప్రసాదించే వరప్రదాయనిగా వర్ధిల్లిందనీ తమ కోరికలు సిద్ధించేందుకు జగన్మాత ఆశీస్సుల కోసం మహిళలు ప్రత్యేకంగా కాత్యాయని వ్రతం ఆచరించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన గుప్తా, కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల సమిష్టి కృషితోనే ఆర్యవైశ్యుల అభివృద్ధి.. జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య

బనగానపల్లె, అక్టోబర్ 15,పల్లెవెలుగు దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా ఆర్యవైశ్యుల



ఆహ్వానం మేరకు అవుకు పట్టణంలో నెలకొన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయానికి ఆర్యవైశ్య నంద్యాల జిల్లా అధ్యక్షులు.టంగుటూరు శీనయ్య బెస్తవారము అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనం కొరకు వచ్చిన టంగుటూరు శీనయ్య ఆర్యవైశ్యులు గణస్వాగతం పలికారు.ఆలయ అర్చకులు దర్భాకుల రామకృష్ణ శాస్త్రి పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం గౌ. శ్రీ టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరు సమిష్టి కృషితోనే ఆర్యవైశ్యులు అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. ఆర్యవైశ్యులకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తను అండగా ఉంటారని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే జిల్లా సంఘం తరఫున నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు, విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేస్తామని తెలిపారు.ఈయన వెంట గౌ. శ్రీ శ్రీరామ సుబ్రహ్మణ్యం , శ్రీ వంకదారి గోపాల్ భరతుడు ,శ్రీ శరత్ ,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మల్లెల సునీల్,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు తాళెపల్లి సురేష్ బాబు, మండల అధ్యక్షుడు తాళేపల్లి నాగేంద్ర కుమార్,మేడమ్ ఆంజనేయులు, తల్లం నాగభూషణం, జూటూరు సత్యం, తాళెపల్లి జనార్ధన్, మల్లెల నరసింహనాద్,తాలేపల్లి రాజేష్, పెండేకంటి సంతోష్, పసుపల సుబ్రహ్మణ్యం, జీవీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలి

బనగానపల్లె , అక్టోబర్ 15, పల్లెవెలుగు మహిళా రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాలనే కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్, యూనిట్ హెడ్ ధనలక్ష్మి




పేర్కొన్నారు. గురువారం మండలంలోని యాగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రంలో జాతీయ రైతు మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. వ్యవసాయ , అనుబంధ రంగాల్లో ప్రతిభ కనపరిచిన వివిధ గ్రామాలకు చెందిన మహిళా రైతులను సన్మానించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించి, రైతు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. మహిళా రైతులు శ్రమను తగ్గించే వ్యవసాయ పరికరాలను ఉపయోగించాలన్నారు. చిరుధాన్యాలను సాగు చేయాలన్నారు వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి పరిశ్రమపై దృష్టి సారించి అధిక లాభాలను పొందాలన్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామీణ రైతుమహిళలకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, శ్రమను తగ్గించే వ్యవసాయ పరికరాలు, పోషక ఆహారభద్రత, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధం రంగాల్లో ఆదాయం పెంపొందే మార్గాలు, వ్యవసాయ ఉత్పత్తుల కు విలువ జోడింపు వంటి అంశాలను వివరించారు. వ్యవసాయ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కృషి విజ్ఞాన కేంద్రం సొసైటీ ఏవో సురేష్ కుమార్, శాస్త్రవేత్తలు రమణయ్య, సుధాకర్, బాలరాజు, కృష్ణమూర్తి, ఆదినారాయణ, రవి గౌడు, లక్ష్మీప్రియ, రైతుమహిళలు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు బిసి రాజారెడ్డికి ఆహ్వానం



బనగానపల్లె, అక్టోబర్ 15, పల్లెవెలుగు దసరా పండుగ సందర్భంగా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న శరన్నవరాత్ర ఉత్సవాల్లో పాల్గొనాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితి సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డిని పలువురు ఆహ్వానించారు. గురువారం పట్టణంలోని బీసీ రాజారెడ్డి కార్యాలయంలో మండలం లోని నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో పాల్గొనాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పివి కుమార్ రెడ్డి బిసి రాజారెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పట్టణంలో కొండపేట, మంగళవారం పేట అమ్మవారి శాలలో జరిగే శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆయా ఆర్యవైశ్య సంఘాల సభ్యులు బిసి రాజారెడ్డి ని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు.

# మన చేతులు మన భవిష్యత్ కార్యక్రమం .

రుద్రవరం. పల్లె వెలుగు : అక్టోబరు 15న నిర్వహించే ప్రపంచ చేతుల శుభ్రత కార్యక్రమం సందర్భంగా, ముత్తలూరు అంగన్వాడీ కేంద్రం 1 వ సెంటర్ ఆరోగ్య ఉపకేంద్రం సిబ్బంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉండడంకోసం ప్రతిరోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్న విషయం గురించి అవగాహన కల్పించారు. అలాగే తల్లిదండ్రులు చిన్నారులకు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవడం అలవాటు చేయించడం తప్పనిసరి కావాలని చెప్పారు. చేతి శుభ్రతపై అవగాహన కల్పించి అంటురోగాలను అరికట్టడం, శుభ్రమైన చేతులే వ్యాధులను నివారించగలవని చెప్పడం జరిగింది. అలాగే అంగన్వాడీ కేంద్రము అందించే మధ్యాహ్న భోజనం



ముందు పిల్లలచేత చేతులు శుభ్రం చేసే అంశాలను వివరిస్తూ అనంతరం పౌష్టికారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో, అంగన్వాడీ కార్యకర్తలు రాజేశ్వరమ్మ, ముత్తలూరు ఆరోగ్య కార్యకర్త సారమ్మ, ఆశ వర్కర్ పద్మావతి, అంగన్వాడీ ఆయా సరోజ, అంగన్వాడీ బాలబాలికలు , గర్భవతులు, పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి (ఎలక్షన్ కోడ్) అమలులోకి రావడంతో గడివేముల

# మండల గ్రామాలలో వేడెక్కిన వాతావరణం..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పరిధిలోని గ్రామాలలో ఎలక్షన్ కోడ్ అమలులోనికి రావడంతో గ్రామాలలో వేడెక్కిన రాజకీయ పరిణామాలు, ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎంపీపీ గ్రామ సర్పంచి, వార్డు మెంబర్స్ ఎన్నికలు రావడంతో గ్రామాలలో ఒక్కసారిగా వేడెక్కిన వాతావరణం. కొన్ని గ్రామాలలో నువ్వా నేనా అన్నట్టు పోటాపోటీగా బహా బహిలు చూసుకుంటున్న ఇరు పార్టీల నాయకులు

రాష్ట్రాల్లోని గ్రామాలు ఒక్కసారిగా రాజకీయ సందడితో హోరెత్తాయి. షెడ్యూల్ విడుదలైన నిమిషం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో పొలిటికల్ హీట్ ఊహించని స్థాయికి చేరుకుంది.

ఎవరికి సీటు దక్కుతుంది? అనే చర్చలే ఏ పార్టీకి వారు తామే గెలుపు అన్నట్టుగా




ప్రస్తుతం గ్రామాల్లో కనిపిస్తున్న ముఖ్య పరిణామాలు: గోడ రాతలు, ఫ్లెక్సీల తొలగింపు: కోడ్ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆస్తులు, బహిరంగ ప్రదేశాల్లో ఉన్న రాజకీయ పార్టీల రాతలు, ఫ్లెక్సీలు, పోస్టర్లను అధికారులు వేగంగా తొలగిస్తున్నారు.

కళకళలాడుతున్న రచ్చబండలు: గ్రామాల కూడళ్లు, హోటళ్లు, రచ్చబండల వద్ద పొద్దున లేచినప్పటి నుండి అర్ధరాత్రి వరకు ఏ పార్టీ గెలుస్తుంది? నడుస్తున్నాయి. రహస్య సమావేశాలు: ప్రధాన పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు ఓటర్లను ఆకట్టుకునేందుకు అంతర్గత సమావేశాలు, సోషల్ మీడియా వేదికగా ప్రచార వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. తమ పార్టీలో ఫలానా అభ్యర్థికి వారికి సీటు కావాలని కొందరు కాదు మాకే సంబంధించిన అభ్యర్థికి కావాలని మరికొందరు మండల గ్రామ నాయకులు వద్ద చర్చలు జరుపుతున్న వైనం. వ్యవహరిస్తున్న వైనం, ఇప్పటికే గ్రామాలలో నామినేషన్ చేయుట కొరకు క్యాస్ట్, ఇన్కమ్, సర్టిఫికెట్ల కోసం అదేవిధంగా,ఇంటి పన్ను నీటి పన్ను తదితర పత్రాలపైన బిజీబిజీగా గ్రామాలలో బిజీబిజీగా నెలకొన్న సందడి ప్రజలు ఏ పార్టీకి పగ్గం కడతారో వేచి చూడాల్సిన విషయం త్వరలోనే ప్రజల గెలుపును తెలియజేస్తారని నువ్వా నేనా అన్నట్టుగా ఇరు పార్టీలు గెలుపు పైన వ్యూహాత్మంగా విశ్వసిస్తున్నాయి..

# కలశయాత్రను ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

**అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సంతోషంగా ఉండాలి -- మంత్రి టీజీ భరత్**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని రాంబొట్ల దేవాలయం వద్ద కలశయాత్రను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ ప్రారంభించారు. చిన్న అమ్మవారి శాలలో కొలువైన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మూలా నక్షత్రం సందర్భంగా 108 కలశాలతో తీసుకొచ్చిన పవిత్ర జలాలతో అభిషేకం నిర్వహించేందుకు ఈ కలశయాత్ర చేపట్టారు. మహిళలు రాంబొట్ల దేవాలయం నుంచి చిన్న అమ్మవారి శాల వరకు 108 కలశాలతో ఊరేగింపుగా తరలివెళ్లారు.

ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ఎన్నో దశాబ్దాలుగా ఈ ఆచారాన్ని భక్తులు కొనసాగించడం అభినందనీయమన్నారు. అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి, రైతులందరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

చిన్న అమ్మవారి శాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కలశయాత్రలో కమిటీ చైర్మన్ టీజీ శివరాజు, అధ్యక్షుడు జూటూరు గోపాలయ్య,



కార్యదర్శి చిలకలూరి నందకిషోర్, ఉపాధ్యక్షుడు శేషగిరి శెట్టి, మహిళా విభాగం నాయకురాలు జ్ఞానేశ్వరమ్మతో పాటు పలువురు కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# మద్దిలేటి క్షేత్రంలో ఐదవ రోజు శరన్నవరాత్రి ఉత్సవాలు

# - లలితా దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం

బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి అక్టోబర్ 15:-- ఐదవ రోజు ఉత్సవాల్లో భాగంగా శ్రీ మహాలక్ష్మి జపం, శ్రీ సూక్త హవనం, సహస్ర దీపాలంకరణ





సేవ, లలితా సహస్రనామ కుంకుమార్చన వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తిని ప్రత్యేక వాహనంపై ఆలయ ప్రాంగణంలో ఊరేగించారు.

ఈ కార్యక్రమాలు దేవస్థానం డిప్యూటీ కమిషనర్ మరియు

బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్. రంగాపురం సమీపంలో ఉన్న ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి.

అమ్మవారు "శ్రీ లలితా దేవి" అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టు వస్త్రాలు, ఆభరణాలు, పూలతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈరోజు ఆలయంలో చతుస్థానార్చన, విశేష తిరుమంజనం (మూలమూర్తికి అభిషేకం), అర్చనారాధన, వేదపారాయణం, మూల మంత్ర

కార్యనిర్వహణాధికారి ఎం. రామాంజనేయులు, ధర్మకర్తల మండలి చైర్మన్ వి. ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో జరిగాయి.

ఈ వేడుకల్లో ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు, అర్చక స్వాములు, ఆలయ సిబ్బంది మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

### గడివేములలో హోటళ్లపై తనిఖీలు చేపట్టని అధికార యంత్రాంగం అంతా

# మా ఇష్టం హోటల్ యాజమాన్యం...






గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో దాదాపు 12 పైన హోటల్ ఉన్నాయి ఇందులో మేము పెట్టింది మీరు తినండి చెప్పిందే మీరు తినాలి అన్నట్టు వివరిస్తున్న హోటల్ యాజమాన్యం దీనిపైన అధికార యంత్రముఏటువంటి తనిఖీలు లేకపోవడంతో రెచ్చిపోతున్న హోటల్ నిర్వాహకులు, ప్రజల ప్రాణులతో నిర్లక్ష్యము కళ్లకు కట్టినట్టుగా ప్రజలు కనబడుతున్నది రోడ్డు ఇరుపక్కల హోటల్ నడిపిస్తూ దుమ్ము ధూళి తినుబండారలపైన పడిన కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇప్పటికైనా గడివేములో ఉన్న హోటల్ పై తనిఖీలు చేపట్టకపోవడం గమనార్హం. రోజుల తరబడ చికెన్ తదితర పకోడా వారం రోజులైనా మార్పు చేయకుండా రహదారి పక్కన దుమ్ము దూలికి గురైన ఆహార పదార్థాన్ని ప్రజలకు అందిస్తూ దోచుకుంటున్న హోటల్ యాజమాన్య సిబ్బంది పైన ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని గడివేముల మండల ప్రజల ప్రాణాలు కాపాడవలసిన ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంటనూనెను ఉపయోగించిన వస్తువులకి మరీ మరీ ఉపయోగిస్తూ ఆహార భద్రత నియమాలను పాటించని గడివేముల హోటల్ యాజమాన్య సిబ్బంది ఇప్పటికైనా అధికార యంత్రాగా మాత్రం నిమ్మకు నీరెత్తినటు వివరిస్తున్న సిబ్బందికి కచ్చితంగా ఈ విషయంలో తనదైన చర్యలో హోటల్ పైన తనిఖీలు చేపడితే అందులోనీ మరిన్ని రహస్యాలు వెలుగులోకి వచ్చే విధంగా చాలా ఉన్నాయి. చికెన్ షేర్వ రసం వంటివి ఫ్రిజ్లో పెట్టి ప్రజల ప్రాణాలకు ముప్పుతెచ్చే విధంగా హోటల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని కచ్చితంగా తనిఖీలు చేపట్టి ప్రజలకు న్యాయం చేయవలసిందిగా గడివేముల మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారులు గడివేములలో కచ్చితంగా చేపడితే మరిన్ని లోతైన విషయాలు బయటకు వచ్చే విధంగా ఉన్నాయని గడివేముల 100.120. రూపాయలకే కేవలం చికెన్ బిర్యాని అంటూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్న హోటల్ యాజమాన్యం,చికెను ఉడికించి అందులోనే ఇస్తున్న నాసిరకము మసాలా దినుసులను ఉపయోగించి వైనం గడివేములలో చాలా విషయాలు వెలుగులోకి వస్తాయి,దీనిపైన ఫుడ్ సేఫ్టీ అధికారంలో వివరణ కోరగా మాకు ఎలక్షన్ కూడా అమలులో ఉంది కొద్ది రోజుల తర్వాత మేము తనిఖీలు చేపడతామని పల్లె వెలుగు రిపోర్టర్ కు నిర్లక్ష్యం సమాధానం ఇవ్వడం జరిగింది కానీ ఎలక్షన్ కూడా అమలులో వచ్చింది బుధవారం మాత్రమే ఇన్ని రోజులు పట్టించుకోని అధికారులు ఎంతవరకు తనిఖీలు చేపడతారో వేచి చూడాల్సిన విషయం అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# కేసుల పరిష్కారంలో ఆర్.టి.ఐ కమిషన్ కు

# జాతీయ స్థాయిలో గుర్తింపు.

**● ఆన్ లైన్ లో కేసుల విచారణ . ● ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం . ● గ్రామ స్థాయి నుంచి ఆన్ లైన్ లో విచారణ . ● చట్టాన్ని దుర్వినియోగం చేసే వారికి బ్లాక్ లిస్ట్ . ● జిల్లాలో ఇద్దరు అధికారులను నియమించుటకు ప్రతిపాదనలు.**

పల్లె వెలుగు మంగళగిరి/ గుంటూరు. కేసుల పరిష్కారంలో రాష్ట్ర ఆర్.టి.ఐ కమిషన్ జాతీయ స్థాయిలో గుర్తింపుపొందిందని రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు తెలిపారు. సమాచార హక్కు చట్టం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంను ప్రజలకు మరింత చేరువ చేయుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టం సామాన్యుని చేతిలో శక్తివంతమైన ఆయుధం అన్నారు. దేశంలో ఉన్నత స్థాయిలో ఉన్న అధికారి పనితీరును కూడా పొందే అవకాశం కల్పిస్తుందని చెప్పారు. రాష్ట్ర సమాచార కమిషన్ మంచి పనితీరును కనబరుస్తుందని పేర్కొన్నారు. 2026 జనవరి నుంచి సెప్టెంబర్ నెలాఖరు నాటికి 7,034 కేసులు పరిష్కరించి చరిత్ర సృష్టించిందన్నారు. ప్రస్తుత కమిషనర్లు 10 వేల కేసులు పరిష్కరించారని ప్రశంసించారు. 2024 సంవత్సరంలో 3,252 కేసులు, 2025 లో 3,326 కేసులు మాత్రమే పరిష్కరించడం జరిగిందని చెప్పారు. 2024లో 6,635 కేసులు, 2025లో 6,423 కేసులు, 2026 సెప్టెంబర్ నాటికి 4,894 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి 8 వేల పైచిలుకు కేసులు నమోదు కావడం జరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. కేసులను వేగవంతంగా పరిష్కరించుటకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా 2013 నుండి 2023 వరకు గల అన్ని కేసులు వచ్చే నెలాఖరు నాటికి పరిష్కరించి మిగిలిన కేసుల పరిష్కారానికి సన్నద్ధం అవుతున్నట్లు చెప్పారు. అవసరాన్ని అనుసరించి ఇద్దరు సభ్యులతో కూడిన బెంచ్ లు, ముగ్గరు సభ్యులతో కూడిన ఫుల్ బెంచ్ లు ఏర్పాటు చేసి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మొదట వచ్చిన కేసు మొదటగా పరిష్కారం కావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని అన్నారు. అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పుడే అందిన దరఖాస్తులకు కూడా ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ నుండి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని అన్నారు. గ్రామ







స్థాయి నుంచి ఆన్ లైన్ ద్వారా విచారణ చేపట్టి దూరప్రాంతాల నుండి వచ్చే వారికి వ్యయ ప్రయాసలు లేకుండా చేస్తున్నామని అన్నారు. ఆన్ లైన్ విచారణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. 95 శాతం విచారణలు ఆన్ లైన్ లో జరుగుతున్నాయని, దగ్గర ప్రాంతాల్లో ఉండే వారు 5 శాతం వరకు నేరుగా వస్తున్నారని తెలిపారు. ఇటీవల శ్రీకాకుళం జిల్లా నుండి 65 సంవత్సరాల వృద్ధురాలు ఆన్ లైన్ లో విచారణకు హాజరు అయ్యారని చెప్పారు. ఆన్ లైన్ విచారణలకు సుప్రీం కోర్టు సైతం ప్రశంసించిందని వివరించారు. అన్ని రాష్ట్రాలకు దీనిని అనుసరించాలని సూచించిందని చెప్పారు. ఆన్ లైన్ విచారణలను అధ్యయనం చేయుటకు గత నెల 27న తమిళనాడు ఆర్.టి.ఐ కమిషన్ ప్రతినిధులు వచ్చారని తెలిపారు. ఆర్.టి.ఐ పనితీరు మెరుగు పరచడానికి వివిధ కార్యాలయాలను సైతం తనిఖీలు నిర్వహించి లోపాలు గుర్తించి చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాష్ట్రంలో 263 కార్యాలయాలను తనిఖీ చేసి, 162 కార్యాలయాల్లో లోపాలు గుర్తించి సమాచార అధికారులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని వివరించారు. పి.ఐ.ఓలు, ఏ.పి.ఐ.ఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శిక్షణ కార్యక్రమాలను ప్రతి నెల నిర్వహిస్తూ నిరంతర ప్రక్రియ చేయుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలో ఆర్.టి.ఐ నోడల్ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని, అయితే ప్రత్యేకంగా ఇద్దరు అధికారులను నియమించాలని ప్రతిపాదించామని చెప్పారు. ఆర్.టి.ఐ చట్టాన్ని స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగిస్తున్న 9 మందిని బ్లాక్ లిస్ట్ లో పెట్టడం జరిగిందని తెలిపారు. అటువంటి వ్యక్తులను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. స్వార్థపరులకు అవకాశం లేకుండా చేస్తామని అన్నారు. పౌరుని ప్రాథమిక హక్కులను సాధించుకునే గొప్ప చట్టం అని పేర్కొన్నారు. ప్రతీ కార్యాలయం 4(1)(బి) అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య అనుసంధానం పెంచాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం కమిషనర్లు చావలి, సునీల్,
డా.రెహానా బేగం, గాజుల అదెన్న,
డా.అల్లారెడ్డి ఉదయ భాస్కర రెడ్డి,
శరత్ చంద్ర కల్యాణ్ చక్రవర్తి వట్టికూటి,
వంటేరు రవి బాబు, పి.ఎన్. నాయుడు, కమిషన్ కార్యదర్శి సి.హెచ్.పద్మావతి దేవి, ఉప కార్యదర్శి కె.నరసింహా రావు, లా సెక్రటరీ వి.రఘురామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జనసేన కమిటీల్లో బండపల్లె సురేష్ కు చోటు



బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 15 జనసేన పార్టీ శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక ఎన్నికల కోఆర్డినేషన్ కమిటీ, నిర్వహక్ దళ్ కమిటీల్లో బండి ఆత్మకూరు మండలం పర మటూరు గ్రామానికి చెందిన జనసేన నాయకుడు బండపల్లె సురేష్ కు చోటు లభించింది.స్థానిక ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన కార్యక్రమాల్లో ఈ కమిటీలు కీలకంగా వ్యవహరించనున్నాయి. తనకు అవకాశం కల్పించిన జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు బండపల్లె సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. స్థానికంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.నియోజకవర్గ స్థాయిలోని కమిటీల్లో ఆయనకు అవకాశం కల్పించడంతో గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు, పవన్ కల్యాణ్ అభిమానులతో పాటు సురేంద్ర తదితరులు హర్షం వ్యక్తం చేశారు

## నిత్యం పూజలు అందుకుంటున్న అమ్మవారు



దొర్నిపాడు, అక్టోబర్ 15 (పల్లెవెలుగు న్యూస్): మండలంలోని అమ్మిరెడ్డినగర్ గ్రామంలో శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి వివిధ రూపాల్లో అలంకరణలు చేసి విశేష పూజలు నిర్వహించారు. ఈ విషయాన్ని అర్చకులు ఇంద్రకంటి లక్ష్మీకాంత శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజూ ఉదయం సుప్రభాత సేవతో అమ్మవారిని మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలు, అష్టైశ్వర్య మహా మంగళ నీరాజనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అమ్మవారు భక్తులను అనుగ్రహిస్తున్నారని తెలిపారు.ఈ పూజా కార్యక్రమాల్లో గ్రామానికి చెందిన చక్రవర్తి నాయుడు, నర్సారెడ్డి, నారాయణతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పలు వివాహా కార్యక్రమాలకు

### హాజరయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



బనగానపల్లె, అక్టోబర్ 15,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి .ఈ కార్యక్రమంలో కైప ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## స్కంధమాత అలంకరణలో చౌడేశ్వరి దేవి



బనగానపల్లె, అక్టోబర్ 15, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో స్కంధమాత అలంకరణలో చౌడేశ్వరి దేవి భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా 5వ రోజు అమ్మవారు స్కంధమాత అలంకరణలో భక్తుల పూజలు అందుకున్నారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .సాయంత్రం ప్రకార రథోత్సవం నిర్వహించారు. భక్తులకి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ ఎన్. శ్రీనివాస రెడ్డి , ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి పర్యవేక్షించారు

## మహానందిలో కోల్డ్ స్టోరేజ్ ప్రారంభం

మహానంది, పల్లె వెలుగు మహానంది దేవస్థానంలో దాతల సహకారంతో నిర్మించిన కోల్డ్ స్టోరేజ్ ను ఆలయ అధికారులు, దాతలు ప్రారంభించారు. గురువారం ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి, ఛైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి మౌళిశ్వర రెడ్డితో పాటు కడప జిల్లాకు చెందిన దాతలు గురజాల బాలనాగిరెడ్డి,సావిత్రి దంపతులచే వేదపండితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించారు. నిత్యాన్నదాన భవనంలో కూరగాయలను నిల్వ ఉంచుకునేందుకు రూ.4 లక్షలతో ఈ స్టోరేజ్ ను నిర్మించారు.



## పలు కార్యక్రమాలకు హాజరు అయిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె, అక్టోబర్ 15,పల్లెవెలుగు బనగానపల్లె నియోజకవర్గం బనగానపల్లె





మండలం తిమ్మాపురం గ్రామ వైఎస్సార్సీపీ నాయకుడు అల్లె సురేష్ రెడ్డి స్వగృహంలో సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమానికి హాజరు అయి,అనంతరం వైఎస్సార్సీపీ కార్యకర్త ఓరుగంటి బాలవెంకట మోకాలి చికిత్స చేసుకొని డిశ్చార్జ్ కావడంతో కార్యకర్తను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గారు, ఈ కార్యక్రమం లో అల్లె లక్ష్మీకాంత్ రెడ్డి, అవ్వా పుల్లారెడ్డి, అల్లె వెంకట సుబ్బారెడ్డి,సుబ్బారెడ్డి, బాలిరెడ్డి,గోపాల్ రెడ్డి,శివారెడ్డి, మాబు,శంకర్,వర్ధన్,గోపి, సుబ్బరామయ్య, మహమ్మద్, బాలరాజు,వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు

బనగానపల్లె, అక్టోబర్ 15, పల్లెవెలుగు మండలం లో గ్రామపంచాయతీ సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు అయినట్లు ఎంపీడీవో నాగరాజు గురువారం తెలిపారు. ఎస్టీలకు చిన్న రాజుపాలెం తాండ, ఎస్సీ లకు బీరవోలు , వెంకటాపురం,ఎస్సీ మహిళలకు మిట్టపల్లె, రామకృష్ణాపురం స్థానాలు కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు. బీసీలకు అప్పలాపురం, క్రిష్ణగిరి, పలుకూరు, బీసీ మహిళలకు నందివర్గం, రామతీర్థం, ఎర్రగుడి, తిమ్మాపురం స్థానాలను కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు. జనరల్ కు బనగానపల్లె, చెరువు పల్లె, ఇల్లూరు కొత్తపేట, చెరువు పల్లె, క్రైప, నందవరం, యాగంటి పల్లె ,జనరల్ మహిళలకు యనకండ్ల, మీరాపురం ,పసుపల, పాతపాడు, టంగుటూరు, తమ్మడపల్లె స్థానాలను కేటాయించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఎన్నికల నియమాలను ఖచ్చితంగా అమలు చేయాలి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 15, పల్లె వెలుగు రెవెన్యూ, మున్సిపల్, పోలీసు శాఖలతో పాటు



అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ఎన్నికల నియమాలను ఖచ్చితంగా అమలు చేయాలని సబ్ కలెక్టర్ మనీషా తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా సబ్ కలెక్టర్ మనీషా ఎన్నికల నియమావళి అమలుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. వార్డులు, సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ బూత్ల వివరాలను సమీక్షించి, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎన్నికల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, సీఐలు రాము, బివి రమణ, మున్సిపల్ మేనేజర్ ఆనంద్, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామ తీర్థం పుటాలమ్మ క్షేత్రంలో మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి పూజలు





ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 15 పల్లె వెలుగు శ్రీ రామ తీర్థం పుట్టాలమ్మ క్షేత్రంలో కేంద్ర బిజెపి నాయకులు, నంద్యాల మాజీ పార్లమెంటు సభ్యులు గంగుల ప్రతాపరెడ్డి గురువారం పూజలు నిర్వహించారు. శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, ఈశ్వర, నరసింహ ఆలయాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు పుణ్యకుంభంతో స్వాగతం పలికి దర్శనానంతరం ఆయనను ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. నాగ నరసింహారెడ్డి, నాసారి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనంతపురం మున్సిపల్ ఎన్నికలపై టీడీపీ రౌండ్‌టేబుల్ సమావేశం.

**అధిష్ఠానం నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలి.**
**కురువ కురుమ కార్పొరేషన్ చైర్మన్మాన్వి దేవేంద్రప్ప.**





ఆదోని (పల్లె వెలుగు): అనంతపురం మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఏపీ స్టేట్ కురుబ కురుమ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ఎన్నికల పరిశీలకుడు మాన్వి దేవేంద్రప్ప పిలుపునిచ్చారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో టీడీపీకి బలమైన రాజకీయ నేపథ్యం ఉందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 62 వార్డులకు సంబంధించి పార్టీ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థులుగా నిర్ణయించినా, వారందరికీ నాయకులు, కార్యకర్తలు మద్దతుగా నిలవాలని సూచించారు. చైర్మన్ అభ్యర్థి ఎంపిక విషయంలోనూ అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించి, సమష్టిగా పనిచేయాలని అన్నారు.

### పార్టీ నిర్ణయమే ముఖ్యం

వ్యక్తిగత అభిప్రాయాల కంటే పార్టీ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని, అధిష్ఠానం సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని మాన్వి దేవేంద్రప్ప స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి నాయకుడు, కార్యకర్త సేవలను అధిష్ఠానం గుర్తిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఇటీవల నిర్వహించిన టీడీపీ ఇంటింటి కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు.

పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికల సన్నాహాలను ముందుకు తీసుకెళ్లాలని, అధిష్ఠానం ఎంపిక చేసిన అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఏరాసు ప్రతాప్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పార్వతీ రూపం.. స్కందమాత

**● గాయత్రి అలంకరణలో శ్రీ కామేశ్వరి అమ్మవారు**
**● మయూర వాహనంపై స్కంద మాత దుర్గగా అమ్మవారి గ్రామోత్సవం..**







మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శ్రీ కామేశ్వరి అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. సాయంత్రం కామేశ్వరి అమ్మవారు మయూర వాహనంపై స్కందమాత దుర్గ గా దర్శనం ఇచ్చారు. తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకం పూజా కార్యక్రమాలు నిర్వహించి, దాతలచే యాగశాలలో హోమం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణ మండపంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం దాతలచే ఆలయ అధికారులు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం ఆలయ మాడ వీధుల వెంట మయూర వాహనంపై స్కందమాత దుర్గ అమ్మవారు విహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస రెడ్డి, చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, అర్చకులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా ఎమ్మిగనూరులోని అమ్మవారి ఆలయాలు,

**● విగ్రహాల వద్ద భక్తిశ్రద్ధలతో దర్శనం..**
**బుట్టా రేణుక, బుట్టా ప్రతుల్,,,,,, ● రివర్స్ కాలనీ గ్రౌండ్, తెరు బజారులో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల దర్శనం,,,,,, ● సుంకులమ్మ, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు భక్తిపూర్వక ప్రార్థనలు,,,,, ● ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శాంతి సౌభాగ్యాల కోసం ఆకాంక్ష,,,,,**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 15 నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో భక్తిశ్రద్ధలతో అమ్మవార్లను దర్శించుకున్నారు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ . పట్టణంలోని వివర్స్ కాలనీ గ్రౌండ్, తెరు బజారులో నవరాత్రి పూజల నిమిత్తం ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలను దర్శించుకుని భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేశారు. అనంతరం సుంకులమ్మ దేవాలయం, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాలను సందర్శించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు.

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని ఆరాధించే నవరాత్రులు భక్తి, ధర్మం, శక్తి, ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీకగా నిలుస్తాయి. ఈ పవిత్ర పర్వదినాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా ప్రజల జీవితాల్లో శాంతి, సంతోషం, సానుకూలత వెల్లివిరియాలని భక్తులు ప్రార్థిస్తారు. ఇదే స్ఫూర్తితో బుట్టా రేణుక గారు, బుట్టా ప్రతుల్ గారు ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ఎమ్మిగనూరు పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవార్ల సన్నిధిలో ప్రార్థించారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక విశ్వాసాలను మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. రైతులు, చేనేత కార్మికులు, మహిళలు, యువత, పేదలు, బలహీన వర్గాలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహ్మద్, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.కె. శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కొరిశెట్టి మధుబాబు, విద్యార్థి విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు మీసాల బండ నీలకంఠ, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యదర్శి గురువ మా భాష తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలి.

- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రతి దశను నిబంధనల మేరకు చేపట్టాలి.
- ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి.
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. స్థానిక సంస్థల ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల సంసిద్ధత, నామినేషన్లు, పోలింగ్ కేంద్రాలు, భద్రత, ఎన్నికల సామగ్రి నిర్వహణ తదితర అంశాలపై ఆర్డీఓలు, ఎన్నికల అధికారులు, పోలీసు అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ఎలాంటి పొరపాట్లకు, నిర్లక్ష్యానికి తావులేకుండా ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకుల ఫొటోలు, రాజకీయ ఫ్లెక్సీలు, గోడలపై రాతలు (వాల్ రైటింగ్స్), క్యాలెండర్లు తదితర రాజకీయ ప్రచార సామగ్రిని తక్షణమే తొలగించాలని సూచించారు.

**ఎన్నికల విధుల్లో నిష్పక్షపాత ధోరణి**

ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు రాజకీయ పక్షపాతానికి తావులేకుండా తటస్థంగా వ్యవహరించాలన్నారు. సున్నిత, అత్యంత సున్నిత ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతల కోసం పోలీసు శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**నామినేషన్ల ప్రక్రియ**

ఆరు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు సూచించారు. పోలింగ్, కౌంటింగ్‌కు ముందస్తు






సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటనను ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. నంద్యాల కలెక్టరేట్ పరిధిలో 14 మంది ఎన్నికల అధికారులు విధులు నిర్వర్తిస్తున్నారని, ప్రతి మూడు లేదా నాలుగు వార్డులకు ఒక అధికారిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

**పోలింగ్, కౌంటింగ్ ఏర్పాట్లు**

పోలింగ్, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రదేశాలను ముందుగానే గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, రవాణా, భద్రపరిచే ప్రక్రియకు పోలీసు భద్రత కల్పించాలని, పోలింగ్ అనంతరం స్ట్రాంగ్ రూముల వద్ద నిరంతర పర్యవేక్షణ ఉండాలని ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.

**శాఖల సమన్వయం, నియమావళి అమలు**

రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామగ్రి తరలింపు, స్ట్రాంగ్ రూముల భద్రత, పోలింగ్ కేంద్రాల బందోబస్తు, సున్నిత ప్రాంతాల్లో నిఘాపై పోలీసు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలన్నారు. అనుమతి లేకుండా రాజకీయ ఫ్లెక్సీలు, ప్రచార బోర్డులు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. సున్నిపెంట గ్రామ పంచాయతీ పరిధిలోని వార్డులు, రిజర్వేషన్లు, ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై వచ్చిన అంశాలను నిబంధనల మేరకు పరిశీలించి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి రోజువారీ సమీక్షల ద్వారా సమస్యలను వెంటనే పరిష్కరించి, నిర్ణీత కాలపరిమితిలో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, అదనపు ఎస్పీ సుస్మిత, సబ్ కలెక్టర్ మనీషా, డీఆర్ఓ రాము నాయక్, ఎస్డీపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్ సీఈఓ, డివిజనల్ పంచాయతీ అధికారి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో పోలీసుల 'పల్లెనిద్ర'..
# ఎన్నికల వేళ శాంతిభద్రతలపై గట్టి నిఘా

- ఘర్షణలకు దిగితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు: కర్నూలు రూరల్ సీఐ
- అక్రమ మద్యం, డబ్బు సరఫరాపై సమాచారమివ్వండి: ఉలిందకొండ ఎస్సై
- రచ్చబండ వద్ద గ్రామస్తులతో ముఖాముఖి.. రాత్రి బస చేసిన అధికారులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో గ్రామాల్లో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రాబోయే ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో ధైర్యం, భద్రతా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కర్నూలు రూరల్ సర్కిల్ సీఐ, ఉలిందకొండ ఎస్సైల ఆధ్వర్యంలో 'పల్లెనిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు.

పోలీస్ అధికారులు సిబ్బందితో కలిసి గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వీధివీధినా తిరుగుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ వద్ద గ్రామస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి ఎన్నికల నియమావళి, గ్రామ భద్రతపై అవగాహన కల్పించారు.

**ఎన్నికల వేళ గొడవలు చేస్తే రౌడీషీట్లు ఖాయం: కర్నూలు రూరల్ సీఐ**

ఈ సందర్భంగా సర్కిల్ సీఐ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలను పూర్తి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో రాజకీయ కక్షలు, వ్యక్తిగత విభేదాలతో





శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయాలని చూస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతి పౌరుడూ ఎలాంటి భయం, ప్రలోభాలు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన భద్రత కల్పిస్తామన్నారు. ఓటర్లను బెదిరించినా, ఒత్తిళ్లకు గురిచేసినా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా యువత రాజకీయ విభేదాల ఉచ్చులో పడి ఘర్షణలకు దిగి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే రౌడీషీట్లు తెరవడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

**అనుమానితుల సమాచారం ఇవ్వండి.. వివరాలు గోప్యం: ఉలిందకొండ ఎస్సై**

ఉలిందకొండ ఎస్సై మాట్లాడుతూ.. ఎన్నికల వేళ అక్రమ మద్యం, డబ్బు లేదా ఉద్రిక్తతలను పెంచే ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు సాగకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా 'డయల్ 100/112'కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. అలాగే సోషల్ మీడియాలో కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టినా, వ్యక్తిగత దూషణలు చేస్తూ వచ్చే తప్పుడు ప్రచారాలను ఫార్వర్డ్ చేసినా చట్టపరంగా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

సమావేశం ముగిసిన అనంతరం అధికారులు, సిబ్బంది గ్రామంలోనే రాత్రి బస (పల్లెనిద్ర) చేశారు. గ్రామానికి స్వయంగా పోలీసులు వచ్చి రాత్రి బస చేయడంతో స్థానికుల్లో భద్రతా భావం పెరిగిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల కార్యాచరణపై పకడ్బందీగా వైసీపీ వ్యూహం

అమలాపురం, అక్టోబర్ 15 రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుసరించాల్సిన వ్యూహాత్మక విధానాలు, ఎన్నికల కార్యాచరణ, సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో పార్టీ కీలక నాయకుల సమీక్షా సమావేశం జరిగింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. రాబోయే ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన చర్యలు, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తల మధ్య పరస్పర సమన్వయం, ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయడం వంటి పలు కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సమావేశంలో పీఏసీ సభ్యులు, పార్లమెంట్ కోఆర్డినేటర్, పార్లమెంట్ పరిశీలకులు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు, సీఈసీ సభ్యులు, పార్లమెంట్ పరిధిలోని రాష్ట్ర కార్యదర్శులు, ఎస్ఈసీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ, పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. నాయకులు, కార్యకర్తలు విభేదాలు వీడి ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులందరూ

## బనగానపల్లె నియోజకవర్గం బీజేపీ నాయకుల ఎన్నికల సమీక్ష

బనగానపల్లె, అక్టోబర్ 15, పల్లెవెలుగు స్థానిక ఎన్నికల్లో భాగంగా బనగానపల్లె భారతీయ



జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎస్ ఐ ఆర్ అసెంబ్లీ కన్వీనర్ శివ కృష్ణ యాదవ్ అధ్యక్షతన కొలిమిగుండ్ల పంజామల బనగానపల్లి మండలాల నాయకులతో సమావేశం కావడం జరిగింది ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ పోటీ చేసే స్థానాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది అభ్యర్థులు వారి బలాబలాలు మరియు క్షేత్రస్థాయిలో ఎన్నికలలో పోటీ చేసి గెలిచే అవకాశాలు మరియు అక్కడి పరిస్థితులపై పూర్తిగా నివేదిక తీసుకోవడం జరిగింది తప్పనిసరిగా భారతీయ జనతా పార్టీ నాయకులు అవకాశం ఉన్న ప్రతి చోట పోటీ చేసి గెలవడానికి సిద్ధంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బచ్చు శరత్ చంద్రకుమార్ బనగానపల్లె మండల అధ్యక్షుడు యాదగిరి సంజామల మండల అధ్యక్షుడు చింతమాను చిన్న పెద్దన్న కొలిమిగుండ్ల మండల అధ్యక్షుడు రామసుబ్బయ్య మండల కోఆర్డినేటర్ అప్పల అమర్నాథ్ బిజెపి నాయకులు రామకృష్ణ వంశీ వెంకటరమణ నాయక్ సునీల్ కుమార్ బాలు ఓబిసి నాయకులు బాల వెంకటేశ్వర్లు యాదవ్ మోహన్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## భువనేశ్వరి దేవి అలంకారంలో శ్రీ కాళికామాత



ఆళ్లగడ్డ అక్టోబర్ 15, పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని విశ్వరూప నగర్ లో వేలసిన శ్రీ కాళికామాత దేవస్థానం నందు ఐదవ రోజు గురువారం అమ్మవారు శ్రీ భువనేశ్వరి దేవి అలంకారంలో కొలువుదీరారు. అర్చకులు అమ్మవారి మూల విరాట్ కు పంచామృత అభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఉభయదారులుగా ముత్తలూరు నరసింహాచార్యులు దంపతులు, కీ,శే, బాలబ్రహ్మయ్యాచార్యుల కుటుంబసభ్యులు వ్యవహరించారు. సాయంత్రం జగజ్జనని నాట్యమండలి వారిచే అద్భుతమైన భరతనాట్య ప్రదర్శన నిర్వహించి తదుపరి విచ్చేసిన భక్తులకు యం.వేణుగోపాల్ చే అల్పాహార సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ అధ్యక్షులు యద్దనపూడి శ్రీనివాసచార్యులు, ఉపాధ్యక్షులు ముత్తలూరు సురేష్ ఆచార్యులు, గౌరవాధ్యక్షులు వడ్ల పెద్ద సుబ్బయ్యాచార్యులు, కోటేశ్వరరావు ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి యాడికి గోపాల్ ఆచార్యులు, కమిటీ సభ్యులు, మహిళా కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ పట్టణంలో ఘనంగా అమ్మవారి తోట ఉత్సవం




ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 15 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం అమ్మవారి తోటోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఉత్సవ మూర్తిని శ్రీ లలితా పరమేశ్వరి దేవిగా అలంకరించి ఉద్యానవనంలో కొలువు తీర్చి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని ఉభయ దారులు కొత్తూరు సుబ్రహ్మణ్యం శ్రీ నిలయం వద్దకు ఊరేగింపుగా తీసుకొని వెళ్లి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అలంకారాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మహానందిలో ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో ఏపీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ శివ ప్రసాద్ కుటుంబ సభ్యులతో పూజలు నిర్వహించారు. గురువారం వీరికి అధికారులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లు దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, పర్యవేక్షకులు సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె, అక్టోబర్ 15,పల్లెవెలుగు బనగానపల్లె పట్టణంలోని కొండపేటలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల్లో రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా కూరగాయల మార్కెట్‌లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని మంత్రి ఆకాంక్షించారు. సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను పరిరక్షిస్తూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, నిర్వాహకులను అభినందించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సామాజిక ఐక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com